జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శుక్రవారం | 6 | జూన్ | 2025 ◆ పేజీలు : 7



## అర్బన్ మలేరియా సిబ్బంది విధుల్ని పరిశీలించిన డి.ఎం.హెచ్.ఓ బి కళావతి భాయ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఖమ్మం అర్బన్ లోని మునిసిపాలిటీ ఆఫీస్ లోగల అర్బన్ మలేరియ స్కీం లో పనిచేస్తున్న సిబ్బంది విధుల్ని గురువారం ఉదయం 9.00 గంటలకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి ఆకస్మికంగా సంధర్శించారు. సిబ్బంది అటెండన్స్ పరిశీలించి హెల్త్ ఇన్స్పెక్టర్ మహ్మద్ మన్నన్, హెల్త్ అసిస్టెంట్ హరీష్, ఫీల్డ్ వర్కర్ రామకృషలతో కలిసి క్షేత్రస్థాయిలో అర్బన్ మలేరియ

మిగతా 2 లో...



## ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచాలి

- ఇందిర డెయిరీ యూనిట్ ఏర్పాటుకు పక్కా కార్యాచరణ అమలు
- బడిబాట, ఇందిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు .గురువారం కలెక్టరెట్ లో బడిబాట కార్యక్రమం నిర్వహణ, ఇందిరా డెయిరీ కార్యక్రమం అమలుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులు, నూతనంగా చేపట్టిన ఉపాధ్యాయుల నియామకం, వస్తున్న మార్పుల అంశాలను పిల్లల తల్లిదండ్రులకు వివరించి ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచేలా అధికారులు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో వచ్చిన ఫలితాలు, టాపర్స్ వివరాలతో వీడియోలు రూపొందించి

మిగతా 2 లో...

- కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీకి ఆర్థికవేత్త, మాజీ ఆర్బిఐ గవర్నర్, మాజీ ప్రధాని డా. మన్మోహన్ సింగ్ పేరు
- ముఖ్యమంత్రి రేవంత్ కు మంత్రి తుమ్మల ధన్యవాదాలు
- ప్రపంచ స్థాయిలో మారు మోగునున్న ఉమ్మడి ఖమ్మం జిల్లా ఖ్యాతి
- ఆనందోత్సవాల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు



## మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం

**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :** స్థానిక భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విశ్వ విద్యాలయానికి మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా నామకరణం చేస్తూ తెలంగాణ మంత్రిమండలి ఆమోదం తెలిపింది. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే కాంగ్రెస్ సర్కారు మైనింగ్ కళాశాలను అప్ గ్రేడ్ చేస్తూ యూనివర్సిటీగా మార్చింది. ఇపుడు మరో ముందడుగు వేసి యూనివర్సిటీకి , ప్రముఖ ఆర్థిక వేత్త, భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేసింది. క్యాబినెట్ నిర్ణయం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,మంత్రిమండలి సభ్యులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహజ వనరులు, మినరల్స్ ఉన్న భద్రాద్రి కొత్తగూడెం

మిగతా 2 లో...

## మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- కోతులకు ఆహారమైన పండ్లు, కూరగాయల మొక్కలను అటవీ ప్రాంతంలో పెద్ద ఎత్తున పెంచాలి
- జాతీయ రహదారులు, కెనాల్స్ ల వెంట పెద్ద ఎత్తున అవెన్యూ ప్లాంటేషన్ కు ప్రణాళిక
- వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఖమ్మం జిల్లాలో వన మహోత్సవం క్రింద నిర్దేశించుకున్న లక్ష్యం మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టి, పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.గురువారం కలెక్టరెట్ కాన్ఫరెన్స్ హాల్లో వన మహోత్సవం కార్యక్రమంపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, డి.ఎఫ్.ఓ. సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ

మిగతా 2 లో...

## మానవ మనుగడకు మొక్కలే జీవనాధారాలు... ఎమ్మెల్యే రాగమయి.




**సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి):** మానవ మనుగడకు మొక్కలే జీవన ఆధారాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. గురువారం పట్టణ శివారులోని మున్సిపల్ కమిషనర్ నరసింహ ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటేందుకు వేశ్య కాంతుల చెరువు దగ్గర ఏర్పాటు చేశారు. ముందుగా ఆమె పర్యావరణం పై ర్యాలీ తీశారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ జీవితానికి మొక్కలు కచ్చితంగా ఆధారమని, అంతరించిపోతున్న అడవులను కాపాడుకోవాలని,రాబోయే తరానికి మంచి పచ్చదనం,మొక్కలను పెంచి ఇవ్వకపోతే భవిష్యత్ తరాలు ఆక్సిజన్ కొనుక్కునే పరిస్థితి వస్తుందని, అందుకనే మొక్కలను విరివిగా నాటి వాటిని

మిగతా 2 లో...

# అర్బన్ మలేరియా సిబ్బంది విధుల్ని పరిశీలించిన డి.ఎం.హెచ్.ఓ బి కళావతి భాయ్

(మొదటి పేజీ తరువాయి...)

సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించారు. రోటరీ నగర్,లెనిన్ నగర్, సారధినగర్ ఏరియాలలోని మురికి కాలవలలో ఆంటీ లార్వల్ స్ప్రే ఆక్టివిటిని పరిశీలించారు. మురికి కాలవలు కూడా శుభ్రంగా ఉంచాలని, చెత్తా చెదారం లేకుండా చూడాలనే, వీధులన్నీ శుభ్రంగా వుండాలని, ప్రజల భాగస్వామ్యంతో ఇంటి పరిసరాలలో, ఓపెన్ ప్లాట్స్ లలో నీరు నిలవలేకుండా చూడాలని, పనికిరాని పాత్రలు, టైర్లు, విరిగిపోయిన బకెట్లు, కొబ్బరి బొండాలు ఇంటి పరిసరాలలో నిర్లక్ష్యంగా వదిలేయకుండా చెత్త కుప్పల్లో పడేయాలని, ఓవర్ హెడ్ ట్యాంకులు, సంపులు, డ్రమ్ములు, నీటితొట్ల మీద మూతలు పెట్టాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే పాటించాలని, దోమతెరలను వాడాలని, దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, జ్వరం వచ్చినవారికి వెంటనే రక్తపూతలు సేకరించి మలేరియ, డెంగీ పాజిటివ్ గా నమోదైతే వెంటనే చికిత్స మొదలు పెట్టి ప్రతిరోజు పేషంట్ ను పరిశీలించాలని, పాజిటివ్ కేసు నమోదైన ఇంటిలో, మరియు ఆ ఇంటి పరిసరాలలో ఇండోర్ రెసిడ్యుయల్ స్ప్రే చేయించి ఇతరులకు దోమకాటు ద్వారా వ్యాధులు రాకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని, వర్షాకాలంలో అందరూ క్షేత్రస్థాయిల్లో ఉండి విధుల్ని నిర్వర్తించాలని, కీటక జనీత వ్యాధులపట్ల అవగాహన కల్పించి ప్రజలను ఆరోగ్యంగా కాపాడాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.బి.కళావతి బాయి తెలిపారు.

# మానవ మనుగడకు మొక్కలే జీవ నాధారాలు... ఎమ్మెల్యే రాగమయి.

(మొదటి పేజీ తరువాయి...)

సంరక్షించాలని అన్నారు. అడవులు అంతరించి పోవడం వలన విపరీతమైన వేడి వస్తుందని, మనది సింగరేణి ప్రభావితి ప్రాంతం కాబట్టి ఎక్కువ మొక్కలు నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు,కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, దూదిపాళ్ళ రాంబాబు, గఫార్, మున్సిపల్ సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# మొక్కల పెంపకం ప్రణాళికాబద్ధంగా చేపట్టాలి

(మొదటి పేజీ తరువాయి...)

ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని నేడు జిల్లాలో అనేక చోట్ల మొక్కలు నాటడం జరిగిందని అన్నారు. మంత్రి ఆదేశాల మేరకు అర్బన్ పార్క్, ఇతర పల్లె ప్రకృతి వనాలలో ప్లాస్టిక్ వాడకం పూర్తి స్థాయిలో తగ్గించాలని అన్నారు.ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం ప్రభుత్వం వన మహోత్సవం క్రింద 35.32 లక్షల మొక్కలు నాటే లక్ష్యం నిర్దేశించారని అన్నారు. ప్రతి శాఖల వారు తమకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. గత 10 సంవత్సరాలలో నాటిన మొక్కలు, వాటి సర్వేయల్ రేట్ వివరాలతో కూడిన నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు.జూన్ నెలలో ముందస్తుగా మొక్కలు నాటేందుకు సైట్ లను జియో కోఆర్డినేట్స్ తో కలిపి గుర్తించాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద నర్సరీలలో పెంచిన మొక్కలను వనమహోత్సవం క్రింద నాటాలని అన్నారు. మనం ఏ ప్రాంతంలో ఎటువంటి మొక్కలు నాటితే సర్వేయల్ రేట్ అధికంగా ఉంటుందో ప్రణాళికాబద్ధంగా చేయాలని అన్నారు.గత మూడు సంవత్సరాలలో ఎక్కడ ప్లాంటేషన్ చేశాము అక్కడ చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటడం, మొక్కలకు ట్రీ గార్డ్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని అన్నారు. కోతుల బెడద కారణంగా అటవీ ప్రాంతంలో పండ్ల మొక్కలు, కూరగాయల మొక్కలు పెద్ద ఎత్తున పెంచాలని, జాతీయ రహదారులు, సీతారామ ఎత్తిపోతల పథకం ప్రాజెక్టు కెనాల్స్, ఇతర నీటిపారుదల ప్రాజెక్టు కెనాల్స్ స్థలంలో మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు.జిల్లాలో అనుకూలంగా ఉన్న స్థలంలో మంకీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల నివారణకు క్లాత్ బ్యాగ్ వినియోగించాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ వన మహోత్సవం కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్, క్లాత్ బ్యాగులను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా ఇర్రిగేషన్ అధికారి వెంకట్రాం, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నాగేందర్ రెడ్డి, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి...)

ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం కు భారత ప్రధాని పేరు నామకరణం చేయడంతో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభించునుంది. దీంతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి.300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం సింగరేణి స్కూల్ ఆఫ్ మైన్స్ దేశంలోనే ఎక్కడా లేని విధంగా 300 ఎకరాల్లో విశ్వవిద్యాలయం రూపు దిద్దుకుంది. అత్యున్నత ప్రమాణాలతో వేలాది మందికి విద్య ఉపాధి అవకాశాలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం ఈ మైనింగ్ కళాశాల మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా రూపాంతరం చెందడంతో వేలాది మంది యువ శాస్త్రవేత్తల ఇక్కడి నుంచే దేశ భవిష్యత్తుకు బాటలు వేయనున్నారు. నాగరికతతో పాటు పెరుగుతున్న జనాభా అవసరాలు తీర్చడంలో సహజ వనరులు కీలక పాత్ర పోషించనుంది. ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంలో వివిధ కోర్సులను అమలుతో జాతీయస్థాయిలో కార్యకలాపాలు విస్తరించే అవకాశం ఉంది. ప్రపంచంలోనే ఇలాంటి విశ్వవిద్యాలయం ఒక అమెరికాలో మాత్రమే ఉన్నది.

యూనివర్సిటీలో అందించనున్న కోర్సులు యు జి ( బి.ఎస్సి ) ప్రోగ్రాంలో , జువాలజీ ఎన్విరాన్మెంటల్ సైన్స్, జాఫిజిక్స్, జాకెమిస్ట్రీ, పీజీ (ఎం.ఎస్సీ) ప్రోగ్రాంలో జాలజీ, ఎన్విరాన్మెంటల్ సైన్స్, జాఫిజిక్స్, జాకెమిస్ట్రీ,పిహెచ్డి ప్రోగ్రాంలో యూజీసీ నిబంధనల ప్రకారం కోర్సులను అందించడంతో పాటు ఇప్పటికే బి.టెక్ ప్రోగ్రాంలో ఉన్న మీనింగ్ ఇంజనీరింగ్, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్,ఎలక్ట్రానిక్ ఇంజనీరింగ్, ఎ ల క్ట్రానిక్స్, క మ్యూనికేష న్, ఇ ం జనీరింగ్, ఇన్ఫర్మేషన్,టెక్నాలజీ లలో ప్రతి కోర్సులో 60సీట్ల చొప్పున మొత్తం 780 సీట్లతో విద్యనందించడం జరుగుతుంది.

మంత్రి తుమ్మల కృషి మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా మార్చడంలో మంత్రి తుమ్మల కృషి అపారం. అలాగే మన్మోహన్ సింగ్ పేరు నామకరణం చేయడం పట్ల మంత్రి తుమ్మల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అపర చాణిక్యుడిగా అభివృద్ధి ప్రధాతగా, విజన్ కలిగిన నేతగా జిల్లాలో మంత్రి తుమ్మలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అభివృద్ధిలో పట్టు వదలని విక్రమార్కుడిలా పనిచేయడం ఆయన నైజం. ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు ఉమ్మడి రాష్ట్రంలో ప్రత్యేక గుర్తింపు, ప్రత్యేక వ్యవహార శైలి కలిగిన మంత్రి తుమ్మల అభివృద్ధికి తొలి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి ప్రధాతగా పేరు ప్రఖ్యాతలు సంపాదించారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి కోసం అహర్నిశలు ఆయన శ్రమిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం మైనింగ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయంగా మార్చడంలో కీలక భూమిక పోషించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటుకు ముఖ్యమంత్రిని ఒప్పించి కృతకృత్యులయ్యారు.యువతకు ఉద్యోగం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు మహర్దశ పట్టనుంది. మైనింగ్ కళాశాలను ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీగా మంజూరు చేయడంతో ఈ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లభించునున్నాయి. వేలాదిమంది విద్యార్థుల ఉన్నత చదువులకు అవకాశాలు లభించడంతో పాటు శాస్త్రవేత్తలుగా తయారుచేసే అవకాశాలు ఉన్నాయి. ఎర్త్ సైన్సెస్ వర్సిటీతో జియో కెమిస్ట్రీ, జియో ఫిజిక్స్, ప్లానెట్రీ జియాలజీ, జియో మేరపాలజీ, స్ట్రక్చర్ జియాలజీ, ఖనిజ శాస్త్రం, పర్యావరణ భూగర్భ శాస్త్రం వంటి విభిన్న కోర్సులు అందుబాటులోకి రానున్నాయి.దేశ స్థాయిలో ఖ్యాతి భద్రాద్రి కొత్తగూడెం ఎర్త్ సైన్సెస్ విద్యాలయానికి అన్ని వనరులు అవకాశాలతో పాటు దేశస్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభించనుంది. భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పేరును ఖరారు చేయడంతో ప్రపంచవ్యాప్తంగా భద్రాద్రి కొత్తగూడెం పేరు మారుమ్రోగనుంది. కొత్తగూడెంలో బొగ్గుతో పాటు అన్ని సహజ వనరులు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో ఖనిజనిధిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు పేరుంది. ఎర్త్ సైన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు అన్ని అనుకూల వసతులు ఈ జిల్లాలో ఉన్నాయి. నేషనల్ హైవేకి సమీపంలో 300ఎకరాల్లో ఎర్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తున్నారు. ఈ విశ్వవిద్యాలయానికి సమీపంలో మినీ స్టీల్ ప్లాంట్, నవభారత్ లిమిటెడ్ , ఫెరో ఎల్లాయి, ఫెర్రో మెగ్నీషియం, విద్యుత్ ప్లాంట్ ఉన్నాయి. విద్యుత్ ప్లాంట్లు కూడా మరో 300 మెగావాట్ల సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఈ ప్రాంతానికి సమీపంలో ఐటీసీ పేపర్ బోర్డ్, హెవీ వాటర్ ప్లాంట్ ఉన్నాయి. ఈ ప్రాంతానికి 20 కిలోమీటర్ల దూరంలో విమానాశ్రయాన్ని ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. త్వరలో ఈ కల నెరవేరనుంది. రోడ్డు మరియు రైలు రవాణా మార్గాలు ఈ ప్రాంతానికి అతి సమీపంలో ఉన్నాయి. 35 కిలోమీటర్ల దూరంలో గోదావరి నది ప్రవహిస్తుంది. దీనివల్ల భవిష్యత్తులో నీటి ఇబ్బందులు ఉండవుఅని అన్నారు.

# రాబోవు ప్రకృతి వైపరీత్యాల పై సమీక్ష సమావేశం

- కే .నవీన్ బాబు.

**కారేపల్లి, జూన్ 5, ప్రజా జ్యోతి;** ఈ సంవత్సరం రాబోయే వర్షాకాలం ప్రకృతి వైపరీత్యాల పై సమీక్షా సమావేశం గురువారం సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం రైతు వేదికలో నిర్వహించారు. ఈ సమావేశంలో మండల ప్రత్యేక అధికారి కే. నవీన్ బాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాలు వల్ల వచ్చే నష్టాలను ఎదుర్కొనుటగాను సంసిద్ధంగా ఉండాలని గత వరదలలో ఎక్కడ ఎక్కడ నీటి ప్రవాహం పెరిగి రాకపోకలకు ఇబ్బంది ఏర్పడిందో అదే విధంగా గ్రామాలలో నీటి నిలువలు నుండి ఇండ్లలోకి నీరు వచ్చిన వాటిని గుర్తించి వాటిని ఏ విధంగా ఎదుర్కొనవలెనో ప్రత్యేక ప్రణాళిక తయారు చేసుకొని అట్టి వాటిని ఎదుర్కొనుటకు సిద్ధంగా ఉండాల్సిందిగా అన్నారు. అదే విధంగా గ్రామంలో ఒక వాట్సాప్ గ్రూపు ఏర్పాటు చేసుకుని అందులో గ్రామస్థాయి సిబ్బంది అనగా పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్ ,ఆశ వర్కర్, గజ ఈతగాళ్లు, ఫిషర్ మెన్, వివో, సీసీలను యాడ్ చేసి మండల అధికారులను ఆడ్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గ్రామస్థాయిలో ప్రకృతి వైపరీత్యాల నివారణ కొరకు గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేసుకోవాల్సిందిగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి. సురేందర్, ఎంపీ ఓ ఎం, రవీంద్ర ప్రసాద్. ఎమ్మార్వో ఎస్. సంపత్ కుమార్, మండల ప్రాథమిక వైద్య అధికారి బి. సురేష్, మండల పరిధిలోని వివిధ శాఖ ఏఈ లు, ఐసిడిఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని గోపాలమిత్ర కార్యకర్తలు, ప్రాథమిక వైద్యశ సిబ్బంది, వివిధ మండల స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ సంఖ్య పెంచాలి

(మొదటి పేజీ తరువాయి...)

వివరించాలని, ప్రైవేట్ లో తక్కువగా ఫలితాలు వచ్చినా ఎక్కువగా ప్రచారం చేస్తున్నారని, ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు ఎక్కువగా వస్తున్న మనం ప్రచారం కల్పించుకోవడం లేదని, దీనిపై దృష్టి సారించి ముఖ్యమైన కూడలిలో ప్రభుత్వస్కూల్ సౌకర్యాలు, ఫలితాలు వివరిస్తూ హోర్డింగులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని సూచించారు. భవిత సెంటర్ లోని పిల్లల కోసం 7 సీటర్ ఆటో ఏర్పాటు చేయాలని అన్నారు.అనంతరం ఇందిరా డెయిరీ పై సమీక్షిస్తూ నిర్దేశించిన లక్ష్యం మేరకు పశువుల యూనిట్ గ్రౌండింగ్ కు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు.ఈ సమావేశంలో జెడ్పి సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ ఎస్. సత్యనారాయణ, ఇడి ఎస్సి కార్పొరేషన్ నవీన్ బాబు, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి కె. సత్యనారాయణ, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జ్యోతి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి విజయలక్ష్మి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి డా. పురందర్, ఎల్డిఎం శ్రీనివాస రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ దాబాను ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్



**కల్లూరు జూన్ 05(ప్రజా జ్యోతి):** కల్లూరు మున్సిపాలిటీ పరిధి టిటిడి కళ్యాణ మండపం పక్కనా కృష్ణా రెస్టారెంట్లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ లక్ష్మి గ్రాండ్ ఫ్యామిలీ రెస్టారెంట్ అండ్ దాబాను గురువారం ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి ప్రారంభించారు.ఈ సందర్భంగా రెస్టారెంట్ యాజమాన్యం భూసం దుర్గాప్రసాద్,భూసం ప్రశాంత్ లను అభినందించారు. మండల ప్రజలకు రుచికరమైన,నాణ్యమైన ఆహారం అందించి వినియోగదారుల మన్ననలు పొందాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు,బైర్ల కాంతారావు, ఉబ్బన కరుణాకర్, బొడ్డు కృష్ణ ,టైలర్ ప్రసాద్ పాల్గొన్నారు.

# పదోన్నతపై బదిలీ అవుతున్న సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్ కు ఘన సన్మానం

- ఐఎన్టీయూసీ ఘన సన్మానం




**సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి)** పట్టణంలోని జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ సేఫ్టీ ఆఫీసర్ రమకాంత్ ప్రమోషన్ పై కేటీకే ఓసి 2 ( భూపాలపల్లి ) ఏరియాకు బదిలీపై వెళుతున్న సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షులు రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ ఓసి ఫిట్ సెక్రటరీ రామారావు ఆధ్వర్యంలో తీగల క్రాంతి కుమార్, బ్రాంచ్ సెక్రటరీ ముఖ్యఅతిథిగా పాల్గొని పూలమాలలతో శాలువాలతో ఘనంగా గురువారం సన్మానించారు.తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ సేఫ్టీ ఆఫీసర్ రమాకాంత్ సుమారు 3 సంవత్సరాలు జే.వి.ఆర్ ఓసి లో సుషి ఇన్చార్జిగా,ప్రస్తుతం సేఫ్టీ ఆఫీసర్ గా ఉంటూ ఉద్యోగులతో కలిసి సంస్థ అభ్యున్నతికి, ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. జేవిఆర్ ఓసి లో సేఫ్టీ ఆఫీసర్ గా ఉద్యోగులతో కలిసిమెలిసి ,వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ రక్షణతో కూడిన ఉత్పత్తి జే.వి.ఆర్ ఓసి కి నిర్దేశించిన వార్షిక లక్ష్యం ఉత్పత్తి సాధనలో కీలకపాత్ర పోషించారు అని తెలియజేశారు. సుదీర్ఘకాలం కొత్తగూడెం ఏరియా జీకే ఓసీలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగుల మన్ననలు పొందారు. అదేవిధంగా జేవిఆర్ ఓసి లో కూడా ఉద్యోగుల మనసులో తనదైన మార్క్ సాధించుకున్నారు అని తెలియజేశారు. పనుల పట్ల నిబద్ధత , అంకితభావం , ఓర్పు,నేర్పు,క్రమశిక్షణ, నిజాయితీ ఆయనలో ఉన్న సద్గుణాలు అని తెలిపారు. భవిష్యత్తు కాలంలో మరింత ఉన్నతమైన పదోన్నతులు అధిరోహించి సంస్థ ప్రగతికి , కార్మిక సంక్షేమానికి చేయూత అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టి.యు.సి నాయకులు,కార్యకర్తలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# కులగణన పారితోషికాలు ఇవ్వాలని అంగన్వాడీలు ధర్నా



**వేంసూరు జూన్05(ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన కులగణన సర్వేను నూటికి నూరుశాతం క్షేత్రస్థాయిలో అంగన్వాడీ టీచర్స్ చేశారు.చేసిన వారికి ఒక్కొకరికి 10 వేల రూపాయల చొప్పున ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన రెమ్యునరేషన్(పారితోషికం) సొమ్ము నెలలు గడిచినా ఇవ్వలేదని,కొన్ని జిల్లాలో ఇచ్చి ఖమ్మంజిల్లా లో,వేంసూరు మండలంలో ఇవ్వలేదని వెంటనే ఇవ్వాలని కోరుతూ గురువారం మధ్యాహ్నం భోజన విరామ సమయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.కార్యాలయంలో అధికారులు భూభారతి గ్రామ సదస్సులలో ఉండటం చేత కార్యాలయ సిబ్బంది శారదకు వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,అంగన్వాడీ టీచర్స్, హెల్పరస్ యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు సింగ పోగు జీవమ్మ, వరకా సుశీల,ఎలిజబెత్, శాంతామణి, నాగేశ్వ రీ, రమాదేవి,బానోతు లక్ష్మి,గూగులోతు లక్ష్మి, రత్నకుమారి,పార్వతి, కళా వతి, ధనలక్ష్మి,యు. మారేసు,జయకుమారి, ఆనందకుమారి,శివమ్మ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాగమయికి కృతజ్ఞతలు తెలిపిన గంగారం గ్రామస్తులు

- దాసరి కుటుంబం,ఎమ్మెల్యే సహాయ సహకారాలతో గంగారం అభివృద్ధి



**సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్,మాజీ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి, వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) వారిరువురు సహాయ సహకారా లతో గంగారం అభివృద్ధి పదంలో ముందుంటుందని గంగారం కాంగ్రెస్ యూత్ సభ్యులు తెలిపారు. గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం లోఇటీవల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు పత్రాలను వారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో కన్నా మన గ్రామంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఎక్కువగా మంజూరు అయ్యాయని, కొన్ని సంవత్సరాలుగా నిరుపేదలకు ఇల్లు లేవని, ఇప్పుడు ఈ అవకాశాన్ని నిరుపేదలందరూ సద్వినియోగం చేసుకొని, ఇంటి నిర్మాణం చేపట్టుకోవాలని సూచించారు. అందరూ కలిసి ఎమ్మెల్యేకు,దాసరి కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ముందు ముందు ఇంకా వస్తాయని రానివారు అపోహ చెందవద్దని, మనకు అండగా పెద్దలు ఉన్నారు కాబట్టి ఏమి కావాలన్నా చూసుకుంటారని ధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో కావేటి అప్పారావు, బండారు మారేజ్, భక్తుల నారాయణ, జల్లిపల్లి వాసుదేవరావు, చెమట వెంకటేశ్వర రావు, ఎస్ కే సుభాని, నడ్డి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే రాగమయి



**సత్తుపల్లి జూన్ 5(ప్రజాజ్యోతి)** మండల పరిధిలోని కాకర్లపల్లి గ్రామం లో గ్రామం లోని అందరూ ముత్యాలమ్మ ప్రతిష్టను గురువారం ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగ మయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, పూజారులు ఆమె ను సాదరంగా ఆహ్వానించి ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అనంతరం వారు ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై మెండుగా ఉండాలని, అందరం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అభివృద్ధిలో ముందుండాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, పూజారులు, భక్తులు పాల్గొన్నారు.

# విపత్తు నివారణా చర్యలపై యస్.బి.ఐ.టి. లో అవగాహనా సదస్సు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** విపత్తు సమయంలో చేపట్టాల్సిన నివారణా చర్యలపై బుధవారం స్థానిక యస్.బి.ఐ.టి. కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాలతో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (యన్.డి.ఆర్.యఫ్), హైదరాబాద్ విద్యార్థులకు స్కూల్ సేఫ్టీ అవేర్నెస్ ప్రోగ్రాం పేరుతో నిర్వహించే ఈ కార్యక్రమానికి జాతీయ విపత్తు నివారణా సంస్థ ఇన్స్పెక్టర్ గౌతమ్, వారి బృందం మరియు జిల్లా విద్యాధికారి సామినేని సత్యనారాయణ ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. విపత్తు సమయం చెప్పిరాదని, అది జరిగిన వెంటనే స్పందించేందుకు యువత ముందుండాలని సూచించారు. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ యన్.డి. ఆర్. యఫ్ సేవాలను కొనియాడుతూ గత సంవత్సరం ఖమ్మం జిల్లా ఎదుర్కొన్న ముంపులో జాతీయ బృందాలతో పాటు స్థానిక యువత అందించిన తోడ్పటును గుర్తుచేసుకున్నారు.అత్యవసర పరిస్థితులలో అందించాల్సిన సి.పి.ఆర్. వైద్య విధానాన్ని విద్యార్థులకు శిక్షణను అందించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. అగ్నిప్రమాదం, వరదలు మరియు భూకంపం వంటి విపత్కర పరిస్థితులలో అవలంబించాల్సిన కనీస ప్రమాణాలపై విద్యార్థులకు అవగాహన కలిగించామని, రానున్న వర్షాకాలం దృష్ట్యా ఇటువంటి శిక్షణలు సామాన్య ప్రజలను అప్రమత్తంగా ఉంచుతుందని తద్వారా నష్ట నివారణను చేపట్టవచ్చని కళాశాల ప్రిన్సిపల్ డా॥ జి. రాజ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో యన్. డి. ఆర్.యఫ్ ఇన్స్పెక్టర్ గౌతమ్, జిల్లా విద్యాధికారి సామినేని సత్యనారాయణ, కళా శాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా॥ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా॥ జె. రవీంద్రబాబు, డా॥ యస్. శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సిరి సర్జికల్ డయాగ్నస్టిక్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి

**సత్తుపల్లి జూన్5(ప్రజా జ్యోతి)**పట్టణంలోని వేంసూర్ రోడ్ లో దొడ్డ రాజీవ్ రెడ్డి సిరి సర్జికల్స్,డయాగ్నస్టిక్ షాప్ ను ఏర్పాటు చేసినారు. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆమె షాపు ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, మార్కెట్లో మంచి పేరు తెచ్చుకొని,దిన దినాభివృద్ధికి వ్యాపారం లో అభివృద్ధి చెందాలని కోరారు. వ్యాపార నిర్ణయం తీసుకోవడం పట్ల ఆయనను అభినందించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,గాదె చెన్నారావు, దొడ్డ శ్రీనివాసరావు,వందనం సత్యనారాయణ,రవి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని వరంగల్ క్రాస్ రోడ్, శ్రీ రామ్ నగర్ కి చెందిన నిరుపేద కుటుంబం అయిన చింతల.శ్రీను ఇటీవల హైదరాబాద్ బంజారా హిల్స్ లోని విరించి ఆస్పత్రి నందు గుండె ఆపరేషన్ చేయించుకొని వారి నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం స్థానిక నాయకుల ద్వారా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా 5000 రూపాయలు అందించారు.కుటుంబానికి మనోధైర్యం కల్పించి ఎల్ల వేళలా కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునపు ప్రద్యుమ్న చారి, ఎదులాపురం మున్సిపల్ నాయకులు కోటేశ్వర రావు,తోట.రాజేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు తమ్ముడు వెంకటేశ్వర్లుతో కలిసి నూతన వధూవరులకు ఆశీస్సులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు వేం రాంచంద్రా రెడ్డిలతో కలిసి నూతన వధూవరులు అక్షయ–ఉపేందర్ లకు ఆశీస్సులు అందజేశారు.ఎంపీ రవిచంద్ర స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి లో గురువారం తన వద్ద పనిచేసే సాత్విక్ చెల్లె అక్షయ పెళ్లికి పెద్దన్న కిషన్, తమ్ముడు వెంకటేశ్వర్లు, సన్నిహితులు రాంచంద్రారెడ్డిలతో కలిసి హాజరయ్యారు.దూదిగామ కవిత–రాజు దంపతుల ఏకైక కూతురు అక్షయ (సాత్వి క్ చెల్లె)పెళ్లి కోమట్లగూడెం పైండ్ల స్వరూప–యాకయ్య ఏకైక కుమారుడు ఉపేందర్ తో ఇనుగుర్తిలో ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు కిషన్,వద్దిరాజు వెంకటేశ్వర్లు, వేం రాంచంద్రారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, అక్షింతలు వేసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. తల్లిదండ్రులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాల పంపిణి

- రాజకీయాలకు అతీతంగాప్రభుత్వ పథకాలు.



**కారేపల్లి, జూన్ 5,ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం ఎర్రబోడులో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దృవీకరణ పత్రాలను గురువారం ప్రముఖ న్యాయవాది నర్సింగ్ శ్రీనివాసరావు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు అంద చేశారు. ఈసందర్భంగా న్యాయవాది నర్సింగ్ శ్రీనినాసరావు మాట్లాడుతూ ఎర్రబోడు గ్రామ పంచాయతీలో రాజకీయాలకు అతీతంగా పేదలైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు ప్రభుత్వ పథకాలను అందిస్తూ అదర్శంగా నిలుస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులది ఇది మొదటి జాబితా మాత్రమేనని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చేయటం జరుగుతుందన్నారు. గ్రామాభివృద్ధికి గ్రామపంచాయతీ ప్రజల సహకారం ఎంతో ఉందన్నారు. ఇదే ఐక్యతతో అభివృద్ధిలో ఆదర్శంగా నిలవటం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో కారేపల్లి సోసైటీ మాజీ చైర్మన్ ఈసాల నాగేశ్వర రావు, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కడియాల సుధాకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భూక్యా వెంకన్న, బోజడ్ల వెంకట్రావు, తమ్మిశెట్టి యాలాద్రి, కొండే బోయిన జ్యోతిబాసు, కనికరపు నాగయ్య, గాదె ఉపేందర్, పాల్గొన్నారు.

## ఎంపీ క్యాంపు కార్యాలయంలో లాయర్లకు దుస్తుల క్లాత్ అందజేత



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి ప్రజాసేవలో ఏడాదిపాలన పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని.. గురువారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో.. సీనియర్ న్యాయవాది స్వామి రమేష్ కుమార్ సమక్షంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లాయర్లకు.. కోర్టులో ధరించే దుస్తులకు సంబంధించి నూతన క్లాత్ ను అందజేశారు. అడ్వకేట్ సొసైటీ బాధ్యులు రాజశేఖర్ రెడ్డి కి అందజేశారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎంపీ కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## నూతనకల్లు గ్రామ పంచాయతీకి ఫ్రీజర్ బాక్స్ పంపిణీ

- శెట్టిపల్లి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు సందీప్ అందజేత

**తల్లాడ, జూన్ 5 ( ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామానికి చెందిన శెట్టిపల్లి సందీప్ ఆ గ్రామ పంచాయతీకి ప్రీజర్ బాక్స్ అందించారు. తన తండ్రి శెట్టిపల్లి వెంకటేశ్వరరావు గత ఏడాది క్రితం క్రితం మృతి చెందారు. గురువారం ఆయన ప్రథమ వర్ధంతి సందర్భంగా సుమారు లక్ష రూపాయలు విలువ చేసే ఫ్రీజర్ బాక్స్ ను గ్రామ పంచాయతీకి అందించారు. గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణేశుల రవి, నల్లజాల శ్రీనివాసరావు, శెట్టిపల్లి వెంకటేశ్వర్లు సమక్షంలో పంపిణీ చేశారు. తోట శ్రీకాంత్, చారి, చెరుకూరి వెంకటేశ్వరరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు

- ప్రజా సేవలో ఏడాది పూర్తి సందర్భంగా కాంగ్రెస్ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారుల కోసం రక్తదాన శిబిరం నిర్వహణ
- అన్నదాన కార్యక్రమం, ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాల పంపిణీ
- యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ
- హాజరైన డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ల, మేయర్, కాంగ్రెస్ నేతలు రాయల, మద్దినేని స్వర్ణకుమారి, దయాకర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి ఘన విజయం సాధించి ప్రజాసేవలో ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు, అభిమానుల ఆధ్వర్యంలో గురువారం ఖమ్మంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా తొలుత భారీ కేకును కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కట్ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, పార్టీ రాష్ట్ర నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మేయర్ పునుకొల్లు నీరజ, మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు



దయాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్, మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్యతో కలిసి ప్రసంగించారు. ప్రజా సేవలో ఎంపీ శైలి ఎంతో ప్రత్యేకమని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు. రాయల నాగేశ్వరరావు, మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ మాట్లాడుతూ జిల్లా చరిత్రలో ఎవరికీ దక్కనంత అఖండ మెజారిటీతో గెలుపొంది. ప్రణాళికా ప్రకారం ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నారని వివరించారు. ఆ తర్వాత 500 మందికి అన్నదానం చేశారు.50 మందికి పైగా రక్తదానంతలసేమియా వ్యాధిగ్రస్త చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో తొలుత కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ రక్తదానం చేయడంతో శిబిరం ప్రారంభమైంది. మొత్తం 50 మందికి పైగా రక్తదానం చేశారు. డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్, సిబ్బంది సేకరించి ధన్యవాదాలు తెలిపారు.యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ యువజన కాంగ్రెస్ బాధ్యులు కే.క్రాంతి, బానోత్ కిరణ్ ఆధ్వర్యంలో నగరంలోని కాలువొడ్డు నుంచి గట్టయ్య సెంటర్ లో ఎంపీ క్యాంప్ కార్యాలయం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆటో డ్రైవర్లకు ఖాకీ చొక్కాలు ఎంపీ రఘురాం రెడ్డి ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్లకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ ఖాకీ చొక్కాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ కోటా రాంబాబు, లింగాల రవికుమార్, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పాలేరు, మధిర, ఖమ్మం, సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం, అశ్వారావుపేట ప్రాంతాల నుంచి కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, టీపీసీ సభ్యులు, యువజన కాంగ్రెస్ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతన్న మేలుకో... వ్యవసాయ సమయం ఆసన్నమైంది

- పంటకి అనుగుణంగా భూమిని దున్నాలి
- నాణ్యమైన విత్తనాల్ని ఎన్నుకోవాలి
- సరైన పురుగు మందులను ఎన్నుకోవాలి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** రైతన్న మేలుకో వ్యవసాయ కాలం మొదలవుతుంది.పంటను నష్టపోకుండా దిగులు చెందకుండా మంచి దిగుబడి రాబడి రావాలంటే రైతు కాలానికి అనుగుణంగా రైతు వ్యవసాయం చేయాలి.కాబట్టి ముందుగా రైతు ఏ పంట పండించాలనుకుంటున్నాడు, ఆ పంటకు అనుగుణంగా భూమిని సరైన పద్ధతిలోభూమిని చదును చేసి దున్నుకోవాలి, పంటలు నష్టం రాకుండా నాణ్యమైన మేలురగం విత్తనాలను ఎన్నుకొని శుద్ధి చేసి వితుక్కోవాలి. పంట దిగుబడి ఎక్కువ రావాలంటే మొక్కకు మొక్కకు దూరం పాటించి విత్తుకోవాలి.మొక్క ఎదుగుదలని బట్టి వర్షపు నీటిపై ఆధార పడకుండా బోరు విధానం పాటించాలి. మంచి నాణ్యమైన పురుగుమందులను వెన్నుకొని సరైన పద్ధతిలో పిచికారి చేసుకోవాలి. కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేస్తూ మొక్క ఎదుగుదలను చూడాలి. పంట కీటకాల, పక్షుల బారిన పడకుండా ఎప్పటికప్పుడు పంటను కాపాడుకోవాలి. ఎక్కువ సేంద్రియ ఎరువులను వాడటం వలన ప్రజలకు కొంత రోగాల బారిన పడ కుండా ఉంటుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తూ రైతు నష్టపోకుండా మంచి రాబడి దిగు బడి వస్తుంది. ఈ సమయంలో వ్యవసాయం చేయాలో ఆ సమయం లోనే చేస్తేనే పంట దిగుబడి అధికంగా వస్తుందని ఇది రైతన్నల సమయం పాటిస్తూ జీవన విధా నాలలో మార్పులు చూసుకుంటూ వ్యవసాయం చేస్తే ఖచ్చితంగా అధిక దిగుబడుల తో రైతు అభివృద్ధి పథంలో నడచి అందరికీ అన్నం పెట్టే అన్నదాత గా ముందుంటాడు.

## ఖమ్మం ఎంపీ రఘురామ రెడ్డికి శుభాకాంక్షలు 57వ డివిజన్ కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** గురువారం ఖమ్మం నగర పరిధిలోని ఘట్టయ్య సెంటర్లో ఖమ్మం మెంబర్ ఆఫ్ పార్లమెంటు సభ్యులు రామసాయం రఘురాంరెడ్డి క్యాంప్ కార్యాలయంలో కొప్పుల చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఖమ్మం ఎంపీ గా ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా రక్తదాన శిబిరం ప్రారంభించారు. 57వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు చేత రక్తదాన చేయించిన కార్పొరేటర్ రఫీదా బేగం ముస్తఫా ఈ కార్యక్రమంలో కొప్పుల చంద్రశేఖర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్చార్జ్ తుంబర దయాకర్ రెడ్డి, లింగాల రవికుమార్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హైస్కూల్ లో బోధించుటకు దరఖాస్తులు ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం పోలీసు శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ నందు బోధించుటకు ఈ దిగువ తెలిపిన పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తు న్నట్లు పాఠశాల చైర్పర్సన్ శ్రీమతి నిష్టాశర్మ ఒక ప్రకటనలో తెలిపారు .హిందీ, సోషల్ మరియు సంగీతము గాత్రము అదేవిధంగా వాయిద్య పరికరము లు సంబంధిత సబ్జెక్టులో డిగ్రీ లేదా పీజీ కలిగి ఉండి బీఈడీ తప్పనిసరిగా కలిగి ఉండాలి .దరఖాస్తులను kpmhskmm@gmail.com కు జూన్ 12లో గా పంపించగలరు.మరిన్ని వివరములకు 9440525093 సంప్రదించగలరు.

# ప్రైవేట్ కంటే మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన సకల సౌకర్యాలు ఏర్పాటు
- ప్రభుత్వ విద్యపై నమ్మకం కల్గించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి
- నారపనేనిపల్లి పాఠశాల పిల్లల రవాణకు సెవెన్ సీటర్ ఆటో ఏర్పాటు
- వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ప్రైవేట్ కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఫలితాలు మెరుగ్గా ఉన్నాయని, ప్రభుత్వ విద్యపై నమ్మకం ఉంచి తల్లి దండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం వైరా మండలం నారపనేని పల్లి గ్రామంలోని ఎంపి.యూ.పి.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పాఠశాలలో అవసరమైన మౌళిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించడం జరిగిందని, ప్రస్తుత సంవత్సరం కనీసం బడి బాట కార్యక్రమంలో మరో 20 మంది విద్యార్థులు నమోదయ్యేలా చూడాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.గ్రామంలో రిజిస్టర్ ప్రకారం పాఠశాలకు వెళ్లాల్సిన పిల్లలు 56 వరకు ఉంటారని, వీరిలో ఈ సంవత్సరం కనీసం 20 మంది ప్రభుత్వ పాఠశాలకు రావాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని ప్రజలలో విశ్వాసం పెంచాలని అన్నారు.మన పూర్వీకులు మొత్తం ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, వారు గొప్ప స్థాయికి ఎదిగారని, మారుతున్న కాలంతో పాటు ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమంలో విద్యా బోధన ఏర్పాటు చేశామని అన్నారు. పిల్లలను పాఠశాలలకు తరలించడం కోసం 7 సీటర్ ఆటోలను ఉదయం, సాయంత్రం ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. 6 నెలల్లో స్పష్టమైన మార్పు కనిపిస్తుందని అన్నారు. కోతుల సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపిడిఓను ఆదేశించారు.పాఠశాలల్లో వుయ్ కెన్ లెర్న్ ఇంగ్లీష్ ల్యాబ్ లను వారం రోజులలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. గత సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో 96 శాతం ఉత్తీర్ణత ఉంటే, ప్రైవేట్ పాఠశాలల్లో ఆ సంఖ్య కేవలం 92 మాత్రమేనని, ప్రైవేట్ కంటే మెరుగ్గా ఫలితాలను ప్రభుత్వ పాఠశాలలు సాధిస్తున్నామని, మన దగ్గర నాణ్యమైన, అనుభవం కల్గిన ఉపాధ్యాయులు అందుబాటులో ఉంటారని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ మీడియాతో బడి బాట కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం చేపట్టిన చర్యలు వివరించారు. ఖమ్మం జిల్లాలో తక్కువ విద్యార్థుల సంఖ్య ఉన్న 60 ప్రభుత్వ పాఠశాలలపై ఫోకస్ చేస్తూ ప్రజలలో నమ్మకం మళ్లీ తీసుకుని వచ్చేలా కృషి చేస్తున్నామని అన్నారు.తల్లి తండ్రులు ఒకసారి వచ్చి పాఠశాలలను చూస్తే తప్పనిసరిగా పిల్లల అభిప్రాయం మారుతుందని, ప్రభుత్వ పాఠశాలలను నమ్మి పిల్లలను జాయిన్ చేయాలని కలెక్టర్ కోరారు.ఈ కార్యక్ర మంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. సత్య నారాయణ, ఉపాధ్యాయులు ఉమ, రాంబాబు, పంచాయతీ కార్యద ర్శి అనూష, గ్రామస్తులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** స్థానిక ఖమ్మం రూరల్ మండలం, మద్దులపల్లి గ్రామం లోని ఎస్ బి సి ఇ కాంప్లెక్స్ లో గల ఖమ్మం సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను బి.ఏ, బి.కాం, బి.ఎస్సీ మొదటి సంవత్సరం డిగ్రీ కోర్సులో( ఇంగ్లీష్ మీడియం)ప్రవేశాల కోసం అర్హత కలిగిన మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా. కె శ్రీనివాస్ శర్మ తెలిపారు.డిగ్రీ మొదటి సంవత్సరం అడ్మిషన్ కోసం మహిళా అభ్యర్థులు తెలంగాణ ఇంటర్మీడియెట్ బోర్డ్ లేదా ఇతర గుర్తింపు పొందిన బోర్డుల ద్వారా నిర్వహింపబడిన ఇంటర్మీడియెట్ (10+2) పరీక్ష 2025లో ఉత్తీర్ణత పొంది ఉండాలి.గ్రామీణ ప్రాంత అభ్యర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.1,50,000/- మించకుండా, పట్టణ ప్రాంత అభ్యర్థుల వార్షిక ఆదాయం రూ.2,00,000/- మించకుండా ఉండాలని ప్రిన్సిపాల్ డా. శర్మ తెలిపారు.కళాశాల లో బి.ఏ లో (హిస్టరీ, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్,) బి కాం లో (కంప్యూటర్ అప్లికేషన్స్) బిజినెస్ ఎనలిటిక్స్ బి.ఎస్సీ లో (ఎం.పి.సి) (ఎం.పి.సి.ఎస్) (ఎం.ఎస్.సి ఎస్) (ఎం.బి.జెడ్.సి) (బి.జెడ్.సి)కోర్సులు అందుబాటులో ఉన్నాయని కాగా ఛాయిస్ బేస్డ్ క్రెడిట్ సిస్టం కింద ఉపాధి అవకాశాలు గల కోర్సులను సైతం ఎంపిక చేసుకోవొచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు.అభ్యర్థులు కళాశాల లో అందుబాటులో ఉన్న దరఖాస్తునకు పదవ తరగతి మార్కుల మెమో( అటెస్టెడ్), ఇంటర్మీడియెట్ మార్కుల మెమో( అటెస్టెడ్), 01.01.2025 తర్వాత సంబంధిత తహసీల్దార్ చే పొందిన ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, ఐదు పాస్ పోర్ట్ ఫోటోల ను జతపరిచి తేది.23.06.2025 సా.4 గం ల లోగా కళాశాల ప్రిన్సిపాల్ కార్యాలయం లో అందజేయాలని ప్రిన్సిపాల్ తెలిపారు.అడ్మిషన్లు పూర్తిగా మెరిట్ ప్రాతిపదికన, రూల్ ఆఫ్ రిజర్వేషన్ ను అనుసరించి ఇవ్వబడుతాయని కళాశాల ప్రిన్సిపాల్ డా కె శ్రీనివాస్ శర్మ తెలిపారు.సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థలు నాణ్యమైన విద్యనందిస్తున్నాయని అడ్మిషన్ పొందిన విద్యార్థికి ఉచిత పౌష్టికాహారం, వసతి, పుస్తకాలు, స్టేషనరీ, దుస్తులు సొసైటీ యే సమకూరుస్తుందని, డిగ్రీ అనంతరం ప్లేస్మెంట్ అవకాశాలు కూడా కల్పిస్తున్నామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు

- అధికారులకు తహశీల్దార్ స్వీట్ వార్నింగ్




**కల్లూరు జూన్ 05(ప్రజా జ్యోతి):** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కల్లూరు రైతు వేదికలో ఎంపీడీవో దినసరి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విపత్తుల నివారణ పై అవగాహన సదస్సు లో స్పెషల్ ఆఫీసర్ సునీత,తహశీల్దార్ పులి సాంబశివుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విపత్తుల నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే వేటు తప్పదని అధికారులకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.వచ్చే వర్షాకాలం లో మండల పరిధిలో అన్ని శాఖలకు సంబంధించిన అధికారులందరూ నివారణ చర్యల్లో అలసత్వం వహిస్తే ఉన్నతాధికారుల ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని అన్నారు.మండల వ్యాప్తంగా వర్షాకాలంలో ప్రజలకు, జంతువులకు ఎలాంటి ప్రాణహాని జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వర్షాకాలంలో సంభవించే వైరల్ ఫీవర్,డెంగ్యూ, మలేరియా,టైఫాడ్,కోవిడ్ వంటి వ్యాధులు ప్రబలకుండా సంబంధిత అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని,నీరు నిలవ ఉండే ప్రదేశాలను గుర్తించి శుభ్రపరచాలని అధికారులను ఆదేశించారు.ఆశా వర్కర్లు,అంగన్వాడి టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని ప్రజల యొక్క సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని విధులు నిర్వర్తించాలని కోరారు.విపత్తు సమయంలో సంబంధిత అధికారులు ఆయా గ్రామాల్లో నివాసం ఉండేలా ప్రణాళిక తయారు చేసుకోవాలని,ఆయా గ్రామాలకు సంబంధించిన కార్యదర్శులు,అంగన్వాడీటీచర్లు,ఆశా వర్కర్లు టీమ్ గా ఏర్పడి సమన్వయంతో ప్రజలకు రక్షణ కల్పించాలని కోరారు.ఏ అధికారైన విపత్తుల సమయంలో విది నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆదేశానుసారం టెర్మినేట్ చేస్తామని అధికారులను హెచ్చరించారు.గత సీజన్ లో జరిగిన పొరపాట్లు పునరావృతంకాకుండా కొత్తగా వచ్చిన కార్యదర్శులు అధికారులు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ రంజిత్ కుమార్ ఎంఈఓ నివేదిత, ఏపిఎం బీరవల్లి రాంబాబు,ఏసీడీపీఓ రత్తమ్మ,వైద్యాధికారులు నవ్యకాంత్,విద్యుత్ ఏఈ వెంకట్,గ్రామపంచాయతీ కార్యదర్శులు,అంగన్వాడి సూపర్వైజర్లు, అంగన్వాడి టీచర్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పీఈటీ కుటుంబానికి అండగా నిలిచిన సహచర ఉపాధ్యాయులు

- అమ్మమ్మ-తాతయ్యలకి రెండు లక్షల ఆర్థిక సహాయం



**బోనకల్,జూన్ 05,(ప్రజాజ్యోతి) :** మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బోనకల్ బాలుర గురుకుల పాఠశాలలో గెస్ట్ పద్ధతిలో పీఈటీగా పనిచేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వత్సవాయి నరేష్ (26) కుటుంబానికి ఆర్థిక సాయంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ గురుకులాల ఉద్యోగస్తులు రూ. రెండు లక్షలు అందించారు.సిబ్బంది తరపున నరేష్ అమ్మమ్మ వంగాల పద్మ -తాతయ్య వంగాల బ్రహ్మంకి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్సీఓ సిహెచ్ రాంబాబు,ఖమ్మం డీసీఓ సుష్మ,బోనకల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జ్యోతిర్మయి గురువారం ఆర్థిక సాయం అందించారు. మోటమర్రి గ్రామానికి చెందిన వత్సవాయి నరేష్ చింతకాని మండలం నాగులవంచ గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందా డు.ఖమ్మం నుంచి తన స్వగ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్లే క్రమంలో మార్గం మధ్యలో గేదేలు అడ్డురావడంతో జరిగిన ప్రమాదంలో అక్కడిక్కడే మృతి చెందాడు. నరేష్ అవివాహితుడు. వారు మాట్లాడుతూ నరేష్ కుటుంబ సభ్యులకు తమ సంస్థ తరుపున అండగా నిలిచామన్నారు, ఈ కార్యక్రమంలో బోనకల్ బాలుర పాఠశాల సిబ్బందితో పాటు ఇతర పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు



**తల్లాడ, జూన్ 5 (ప్రజా జ్యోతి ):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన సుంకర శ్రీను కుమారుడు సుంకర నరసింహారావు, శ్రావణి దంపతుల వివాహం బుధవారం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొన్నం కృష్ణయ్య, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో అన్నారుగూడెం గ్రామ నాయకులు గోవిందు నరసయ్య యంకారావు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# తన్నీరు జగ్గయ్యకి సీపీఎం నాయకుల ఘన నివాళులు

**బోనకల్,జూన్ 05,(ప్రజాజ్యోతి):**మండల పరిధిలోని చొప్పకట్లపాలెం గ్రామ సిపిఎం సీనియర్ నాయకులు తన్నీరు జగ్గయ్య 37వ వర్ధంతి బుధవారం సాయంత్రం చొప్పకట్లపాలెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు.ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఎం సీనియర్ నాయకులు చింతలచెరువు కోటేశ్వరరావు,సిపిఎం మధిర డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు హాజరై జగ్గయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జగ్గయ్య పార్టీకి కోసం పని చేసిన తీరును స్మరించుకున్నారు, ఆయన ఆశయ సాధనకోసం భావి తరాల వారు పని చేయాలన్నారు,ఈ వర్ధంతి కార్యక్రమంలో ఖమ్మం జిల్లా రాజకీయ విద్య విభాగం సభ్యులు పల్లా కొండలరావు,సిపిఎం బోనకల్ మండలం కార్యదర్శి కిలారు సురేష్,శాఖ కార్యదర్శులు బోయినపల్లి పున్నయ్య,బండి శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు,గ్రామ,శాఖ సభ్యులు,సానుభూతిపరులు తదితరులు జగ్గయ్యకి పూలతో ఘనంగా నివాళులర్పించారు.



## ఖమ్మం జిల్లాలో పరిశ్రమలు ఏర్పాటుచేసి యువతకి ఉపాధి అవకాశాలు కల్పించాలి

- నిరుద్యోగాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు
- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్
- తిరుమలాయపాలెం మండల కేంద్రం చేరుకున్న డివైఎఫ్ఐ యువ చైతన్య సైకిల్ యాత్ర



**తిరుమలాయపాలెం, జూన్ 5, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లాలో మినీ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు యువ చైతన్య సైకిల్ యాత్ర ఏడవ రోజు మండల కేంద్రానికి చేరుకున్న సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు డివైఎఫ్ఐ నాయకులు యువత స్వాగతం పలికారు యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్లో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు బొడ్డు మధు అధ్యక్షతన జరిగిన సభలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతావుందని ఎక్కడికక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగ యువతను ఆదుకోవాలని కోరారు. అదేవిధంగా నిరుద్యోగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచి పోషిస్తున్నాయని పోస్టులు భర్తీ చేయకుండా ఉన్న ఉద్యోగాలు తీసేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల ముందు ప్రభుత్వాలు యువతకు ఎన్నో హామీలు ఇచ్చాయని వాటిని ఒక్కటి కూడా అమలుచేయలేదని తెలిపారు బడ్జెట్లో యువతకి నిధులు కేటాయించాలి, యువతకు ఉద్యోగాలు లేకనే గంజాయి డ్రాగ్స్ మారక ద్రవ్యాల బారిన పడుతున్నారని ఆరోపించారు. యువతను చెడు మార్గాల్లో ప్రయాణించకుండా మంచి మార్గాల్లో ఉండేటట్టు ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు ఏడో రోజు యాత్రలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మద్దాల ప్రభాకర్, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్,, శీలం వీరబాబు, యాత్ర మేనేజర్, సత్తెనపల్లి నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మ ముత్తరావు, బొడ్డు మధు, గడ్డం విజయ్, రావులపాటి నాగరాజు, ఎలిజాల గోపీనాథ్, కురెల్లి రాకేష్, కురెల్లి ధీరజ్, డివైఎఫ్ఐ పాలెం మండల అధ్యక్షుడు దిండు మంగపతి, తిరుమలాయపాలెం డివైఎఫ్ఐ , ప్రజా సంఘాల నాయకులు నాయకులు మాచర్ల రాజశేఖర్, నెరుసుల వెంకటేశ్వర్లు, వర్షపొంగ వీరన్న, కొమ్ము నాగేశ్వరరావు, సైజులు, దొడ్డ లింగస్వామి, దాసరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని మహిళ మృతి



**సత్తుపల్లి జూన్5 (ప్రజా జ్యోతి)** మతిస్థి మితం లేని మహిళ మృతి చెందిన సం ఘటన పట్టణంలోని తామర చెరువు సమీ పంలో గురువా రం చోటు చేసుకుంది. ఏ ఎస్ ఐ ప్రతాపరెడ్డి తెలిపిన వివరాలు ప్రకారం పట్టణం లోని నేతాజీ రోడ్డుకు చెందిన ఖాదర్ బి (70) మతిస్థిమితం లేక తామర చెరువు వైపు వెళ్ళింది. ఎండ వేడి తీవ్రంగా ఉండటం తో అటవీ ప్రదేశంలో మృతి చెందింది. అటవీ అధికారులు గురువారం మృతదేహాన్ని చూసి పోలీసులకు సమాచారం అందించారు. దీనిపై పట్టణ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పోస్టుమార్టర్ నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రకృతి వైపరీత్యాలు, సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- అవగాహన కల్పించిన మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య, యం.పి.డి.ఓ. యస్.కె. సిలార్ సాహెబ్, తహశీల్దార్ జి.లూథర్ విల్సన్.



**తిరుమలాయపాలెం, జూన్ 5, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని రైతువేదిక నందు ప్రకృతి వైపరీత్యాలు నివారణ చర్యలు, సీజనల్ వ్యాధులు తీసుకొన వలసిన జాగ్రత్తలు పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు వారు మాట్లాడుతూ గతంలో వరదల వల్ల ప్రభావితం అయిన ప్రదేశాలను గుర్తించి ఆ ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు, కూలిపోయే స్థితిలో ఉన్న ఇండ్లను గుర్తించి వివరములు నమోదు చేయాలి గ్రామస్థాయిలో ఉండే సిబ్బంది అందరూ వారి కార్యస్థానంలో అందుబాటులో ఉండాలి. గ్రామస్థాయిలో ఉండే అధికారులు, మండల స్థాయి అధికారులు, ఆపదమిత్ర సభ్యులు, ఎన్.జి.ఓ. సభ్యులు, మత్స్యకారులు, గజ ఈతగాళ్లు తదితరులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేయాలి. వాతావరణ పరిస్థితులపై జిల్లా నుంచి వచ్చే తాజా సమాచారం ఎప్పటికప్పుడు గ్రామస్థాయి మండలస్థాయి వాట్సాప్ గ్రూప్ నందు పోస్ట్ చేయవలెను ఇరిగేషన్ అధికారులు ఎప్పటికప్పుడు చెరువులు, పంటకాలువల నీటి ప్రవాహం తదితరములు పర్యవేక్షిస్తూ గ్రామస్థాయి, జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వాలి, పునరావాస కేంద్రాలను ముందస్తుగా గుర్తించి అక్కడ త్రాగునీరు, మరుగుదొడ్లు పరిశీలన చేసి ఏర్పాట్లు చేయాలి, నీరు నిల్వ ఉన్న వాడకంలో లేని బావులు, గుంతల్లో మత్స్య శాఖ వారిచే గంబుషియా చేపలను తెప్పించి వదలవలెను, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది అందుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మందులు నిల్వ ఉంచుకోవాలి. పోలీస్ శాఖ అధికారులు గ్రామస్థాయిలో పోలీస్ సిబ్బందిని అందుబాటులో ఉంచి గ్రామస్థాయి అధికారులతో సమన్వయంతో పనిచేయాలి. ఏదైనా అత్యవసర ప్రకృతి వైపరీత్యం సంభవించినచో యన్.డి.ఆర్.యఫ్. యస్.డి.ఆర్.యఫ్. సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చేవరకు వేచి చూడకుండా మండల స్థాయిలో 20 నంది నిపుణులను అందుబాటులో ఉంచాలి, పశు వైద్య సిబ్బంది వరద ప్రభావిత ప్రాంతాల్లో పశువులను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేయాలి, ప్రతి గ్రామంలో మైక్ సెట్ అందుబాటులో ఉంచుకోవాలి, క్షేత్రస్థాయిలో పంచాయతీ రాజ్, వైద్య ఆరోగ్య శాఖల సిబ్బంది కలిసి సమన్వయంతో పనిచేయాలి, ముందుగా వర్షపు నీరు నిల్వ ఉండే ప్రదేశాలను గుర్తించాలి, పారిశుధ్య మెటీరియల్ సిద్ధంగా ఉండాలి. ఇప్పటి నుండే గ్రామపంచాయతీల పరిధిలోని అంతర్గత రహదారులు, డ్రైన్స్ శుభ్రపరచవలెను, వాడకంలో లేని బావులను గుర్తించి వాటిని గ్రావెల్ తో నింపాలి, ఆయిల్ బాల్స్ సిద్ధంగా ఉంచాలి, గంబుషియా చేపల కొరకు వెరా మత్స్య శాఖ వారికి ఇండెంట్ ఇవ్వాలి, ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్ నందు పరిసరాలు, పైకప్పులను వర్షపు నీరు సజావుగా వెళ్లేలా శుభ్రపరచవలెను, అట్టి చెత్తను గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా కంపోస్టు షెడ్ నకు తరలించాలి, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలి, గత సంవత్సరం డెంగ్యూ కేసులు నమోదు అయిన ప్రదేశాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలి. మంచి నీటి ట్యాంకులు, చేతిపంపుల వద్ద నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలి, క్లోరినేషన్ చేసి శుద్ధమైన త్రాగు నీరు సరఫరా చేయాలి, టైర్ షాపులు యజమానులకు ముందస్తుగా టైర్లలో నీరు నిల్వ ఉండకుండా చుడాలని నోటీసులు జారీ చేయాలి. అతిక్రమించిన వారిపై జరిమానా విధించాలి, కొబ్బరి బోండా షాపులు, నాన్ వెజ్ షాపుల నిర్వాహకులతో మాట్లాడి వ్యర్థాలను డంపింగ్ యార్డు వద్దకు వారే స్వయంగా తరలించేలా నోటీసులు జారీ చేయాలి, ఎటువంటి సీజనల్, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి, మంచినీటి సరఫరా పైప్ లైన్ లీకేజీలు ఎప్పటికప్పుడు నివారించాలి, వరదలు, విపత్తులకు సంప్రదించవలసిన ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ : 1077 సంప్రదించాలి. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పుల్లయ్య, యం.పి.డి.ఓ. యస్.కె.శిలార్ సాహెబ్, తహాశీల్దార్ జి.లూథర్ విల్స న్, యం.పి.ఓ. పి.సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారి సీతారామరెడ్డి, వైద్యాధికారిణులు వసుంధర, హారిక, ఆర్.డబ్ల్యు.యస్. ఇంజనీర్ ఖలీల్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్ రామకృష్ణ, వైద్య సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## కొండంత అభిమానం...నిండు మనసుతో రక్తదానం

- ఎంపీగా రఘురాం రెడ్డి ఏడాది పూర్తయిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం
- రక్తదానం చేసిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు,టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ



**బోనకల్, జూన్05, (ప్రజాజ్యోతి):** ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి తన ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా ఖమ్మంలో తల సేమియా చిన్నారుల కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మెగా రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహిం చారు.ఈ రక్తదాన శిబిరంలో మండలానికి చెందిన జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు,టీపీసీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ రక్తదానం చేశారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రధాన అనుచరుల్లో ఒకరిగా ఉన్న ఉమ్మినేని కృష్ణ గతంలో మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా, ఆయన మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా అదే విధంగా పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంచార్జ్ తుంబురు దయాకర్ రెడ్డి జన్మదిన సందర్భంగా పలుమార్లు రక్తదానం చేశారు.అంతేకాక అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం,శస్త్ర చికిత్సల నిమిత్తం పేదలు ఎవరైనా ఆసుపత్రిలో ఉన్నారని తెలిసిన వెంటనే రక్తం అవసరం పడితే వెంటనే ఆసుపత్రికి వెళ్లి రక్త దానం చేయడం ఆయనలో ఉన్న గొప్పత నం,ఎంపీ ఏడాది పాలన సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆయన అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని రక్త దానం చేశారు.ఈ రక్తదాన శిబిరంలో గిడ్డంగులు ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,కాంగ్రెస్ నాయకులు కోటా రాంబాబు,ఎడ్లపల్లి సంతోష్, బాలసాని లక్ష్మీనారాయణ, మిక్కిలినేని నరేందర్,మంజుల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య పొంగులేటి కార్యాలయం ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడి కూరపాటి ప్రదీప్ మున్సిపల్ ఛైర్మన్ నీరజ,నల్లమల వెంకటేశ్వరావు,బేబీ స్వర్ణకుమారి తదితరులు ఉన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అధిక సంఖ్యలో మొక్కలు నాటాలి

- మేయర్ పూనుకోలు నీరజ, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరపాలక సంస్థ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అధిక సంఖ్యలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా, జూన్ 5వ తేదీన ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పచ్చదన కార్యక్రమాన్ని ప్రారంభించింది. దానవాయిగూడెం డంపింగ్ యార్డ్ వద్ద భారీ మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. చాలా సంవత్సరాలుగా చెత్తతో నిండిపోయిన ప్రదేశాన్ని బయో మైనింగ్ ద్వారా శుభ్రపరచి పచ్చదన పరిసరంగా మారుస్తున్నారు. ఈ ప్రక్షాళనలో భాగంగా, డంపింగ్ యార్డ్ ముందుభాగంలో 10 ఎకరాల భూమిని పచ్చని ప్రదేశంగా అభివృద్ధి చేశారు.ఈ కార్యక్రమానికి మేయర్ పూనుకోలు నీరజ, మునిసిపల్ కమిషనర్ అభిషేక్ ఆగస్త్య, ఐఏఎస్, ఉద్యాన అధికారి రాధిక , పర్యావరణ ఇంజనీర్, టిఎంసి సుజాత ,డిఎంసి సుజాత , శానిటేషన్ సూపర్వైజర్ సంబయ్య, గార్డెన్స్ సిబ్బంది సిబ్బంది, మేప్మా సభ్యులు, శానిటేషన్ కార్మికులు పాల్గొన్నారు.

